# దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీలో పింఛన్లు అందిస్తున్నాం : మంత్రి టీజీ భరత్

**: తెలుగుగేరిలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి**

**కర్నూలు హాస్పిటల్ నవంబర్ 1 ప్రభాతవార్త :**
దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీలో అత్యధికంగా పింఛన్ అందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని తెలుగుగేరిలో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి నగదు అందజేశారు. ప్రతి నెలా పింఛన్ సక్రమంగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలుచేయడంలో తమ ప్రభుత్వం ముందుందన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా



తీసుకున్నారన్నారు. 1వ తేదీన సెలవు ఉంటే ముందేరోజే పంపిణీ చేసేలా ప్రణాళిక పెట్టుకున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా పింఛన్ ఇస్తున్నది ఏపీనే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని పక్క రాష్ట్రాల్లో ఉన్న నాయకులు సైతం గుర్తించి అభినందిస్తున్నారన్నారు. ఇక వార్డుల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలని ఆయన సూచించారు. తమది ప్రజల ప్రభుత్వమని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుల్లమ్మ, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ శేషగిరిశెట్టి, క్లస్టర్ ఇంచార్జి నవీన్, సీనియర్ నాయకులు, బూత్ ఇంచార్జ్లీలు, తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

2 నవంబర్ 2025 ఆదివారం పేజీలు 4


## ఆటో - మినీ బస్ ఢీ..

**: ఇద్దరు మహిళలు మృతి.. పలువురికి గాయాలు.**

**ఆదోని నవంబరు 01 ప్రభాతవార్త :**



ఆదోని నియోజకవర్గ కపటి గ్రామానికి చెందిన కూలీలు పత్తి విడిపించేందుకు ఎమ్మిగనూరు నియోజకవర్గాని పొలాలకు ఆటోలో కూలి వెళ్తుండగా శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. కోటేకల్ క్రాస్ వద్ద వెనుకనుంచి వేగంగా వస్తున్న మినీ బస్ ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడి దురదృష్టవశాత్తు ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరి 12 మంది వరకు గాయపడ్డారు. చాకలి సరస్వతి (30) మృతురాలికిఇద్దరు సంతానం ఒక బాబు పాప. గొల్ల రంగ వేణి (14) గా గుర్తించారు. గాయపడిన వారిని స్థానికులు మరియు పోలీసులు తక్షణమే ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు... వారిలో ముగ్గురు తీవ్ర గాయాల కారణంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించబడ్డారు. ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు.. బాధితుల పరిస్థితి తెలుసుకుని తనయుడు భూపాల్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రామస్వామి లక్ష్మీనారాయణ, ఆదోని పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారద గారి భర్త శంకర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి లను అక్కడికి పంపించి బాధితులను పరామర్శించారు. నాయకులు ఆసుపత్రిలో గాయపడిన వారిని చూసి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి వైద్యులను కలసి మెరుగైన చికిత్స అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన చాకలి సరస్వతి, గొల్ల రంగ వేణి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కపటి గ్రామ టిడిపి నాయకులు జీవన శివ, బాలస్వామి, క్లస్టర్ వాల్మీకి అంజి, సోము నెట్టకల్ ఈరన్న, యాదవ్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదునుకోసం..ఎదురుచూపు..!

- అందరి దృష్టి స్థానిక సంస్థలపైనే
- పట్టు కోసం ఎవరికి వారుగా ప్రణాళికలు
- అవకాశం కోసం అసంతృప్తుల ఆరాటం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ఏవరిదో..?



**2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసి.. 15 నెలల కాలమైంది. ఆ ఎన్నికల్లో వై నాట్ 175 అంటూ నినాదం చేసిన వైసిపి అతి నమ్మకంతో చతికిలబడిపోయింది. రాష్ట్రంలో 151 స్థానాలను కైవసం చేసుకున్న వైసీపీని గద్దిదించడం అంత సులువు కాదని భావించిన టిడిపి జనసేన బిజెపితో కూటమిగా ఏర్పడి గత ఎన్నికల్లో పోటీ చేసి గద్దెనెక్కింది. ఎవరి బలాబలాలు వారికి తెలిసిపోవడంతో ప్రస్తుత రాజకీయం నివురు గప్పిన నిప్పులా మారింది. మరో ఆరు నెలల్లో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ముందుగా ఒక సర్కులర్ జారీ చేయడంతో అన్ని పార్టీలు ఆ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నాయి. తమది వాపో బలపో తేల్చుకోవాలని కూటమిలోని పార్టీలు ఉవ్విళ్ళూరుతున్నాయి. వైసిపి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో తన బలాన్ని నమ్ముకుని పట్టు సాధించడానికి ప్రయత్నాలు చేస్తోంది. కూటమిలోని టిడిపి అతి నమ్మకంతో ఉంది. జనసేన జనంలో తన బలం ఎంతో తేల్చుకోవాలని తపన పడుతోంది. అందరి దృష్టి స్థానిక సంస్థలపైనే..!**

**కర్నూలు నవంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో అందరి దృష్టి ఎన్నికలపైనే పడుతోంది. ఎందుకంటే ఎన్నికల కమిషన్ విడుదల చేసిన సర్కులర్ ప్రకారం 2026 మార్చి లోపు స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంది. ఈ తరుణంలో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకున్న తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తనదే బలము ఉంటుందని భావిస్తోంది. ఈ మేరకు గ్రామస్థాయిలో పార్టీని మరింత పటిష్టపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యాలయం నుంచి మండల స్థాయిలో అబ్జర్వర్లను ఏర్పాటు చేసింది. తెలుగుదేశం పార్టీ దృష్టిలో ఈ అంశం మంచిదే అనిపించినా వారు చేసిన ఆపరేషన్ వికటించిందని విమర్శలు ఉన్నాయి. టిడిపి మండల కమిటీల ఎన్నికల ప్రక్రియలో ఇతర ప్రాంతాలకు చెందిన కన్వీనర్లు కీలకంగా మారారు. గ్రామాల్లో గ్రామస్థాయి నాయకులను ఎన్నుకోడానికి పరిశీలకులు కీలకపాత్ర పోషించడంతో టీడీపీలో వర్గాలు పెరిగిపోయాయి. ఈ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి మండల కమిటీల దాకా ఎన్నికైన వారు మాత్రం వారి అనుచర వర్గం గ్రూపును బలపరుచుకుంటారు. పదవులు దక్కని వారు అసంతృప్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ప్రభావాన్ని చూపడానికి కచ్చితంగా ప్రయత్నిస్తారని పలువురు చెబుతున్నారు. ఇదిలా ఉండగా జనసేన గ్రామపంచాయతీల ఎన్నికల్లో తమకు బలమున్నచోట పోటీ చేయాలని ఉత్సాహం చూపుతోంది. అయితే 2024 ఎన్నికల్లో అవగాహనతో సీట్ల కేటాయింపులు జరిగినట్టే గ్రామ పంచాయితీల విషయంలో కూడా జరిగితే తప్ప లేకుంటే కూటమిలోని పార్టీలే పోటీ పడే అవకాశాలు లేకపోలేదు.. ఇక వైసిపి మాత్రం టిడిపిలోని అసంతృప్తులు తమకు లాభం చేకూరుస్తాయని ఆశపడుతున్నారు. రాష్ట్రంలో తాము చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామని కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదే విజయం అని కూటమి అభిప్రాయపడుతుండగా తాము అంతకంటే ప్రజలకు నేరుగా ఖాతాల్లో నగదులు జమ చేశామని అలాంటి పరిస్థితి ఉంటే మా కంటే గొప్పగా ఏమీ చేయలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమను గుర్తిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. సందట్లో సడే మియా అంటూ బిజెపి కూడా కూటమి లెక్కల పై ఆధారపడి తమకు కూడా కొన్ని స్థానాలు కేటాయిస్తారని ఆశపడుతున్నారు. అందరూ ఎన్నికలపైనే దృష్టి సారిస్తుండగా పట్టు సాధించేందుకు ఎవరి రీతిన వారు ప్రణాళికలు వేసుకుంటున్నారు.

**అవకాశం కోసం అసంతృప్తుల ఆరాటం..!**
అవకాశం కోసం కూటమిలోని అసంతృప్తులు ఎదురుచూస్తున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడానికి టిడిపిలోని పలువురు సీనియర్ నాయకులు కలిసికట్టుగా పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి దోహదపడ్డారు. 2024 ఎన్నికల్లో అధికారం వచ్చిన తర్వాత జిల్లాలో పలుచోట్ల చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి దోహదపడ్డారు. 2024 ఎన్నికల్లో అధికారం వచ్చిన తర్వాత జిల్లాలో పలుచోట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇన్చార్జులు పలువురు సీనియర్లను సంతృప్తి పరచలేకపోయారని అభిప్రాయాలు ఉన్నాయి.. దీంతో వారంతా ఎక్కడికక్కడ నియోజకవర్గ టిడిపి బాధ్యులకు వ్యతిరేకంగా పనిచేయడం ప్రారంభించారు. అయినా సరే ఈ పరిణామాన్ని లెక్కచేయని కొందరు ఇన్చార్జీలు తమ..

• వివరాలు 2లో

## జల సవ్వడితో.. సాగిపోతున్న కృష్ణమ్మ

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు1,ప్రభాతవార్త :**
శ్రీశైలం డ్యాం రెడియల్ 1 క్రస్ట్‌గేటు నుండి కృష్ణమ్మ జలసవ్వడితో సాగిపోతుంది. వాగులు, వంకలు సైతం ఒక్కటిగా చేసుకుంటూ సందర్శకులను కట్టిపడేస్తుంది. శ్రీశైలం రిజర్వయర్ గేట్ల పై నుండి ఎగిసి పడుతూ గంగమ్మ తల్లి దాటిపోతుంది. కృష్ణమ్మ పరుగులిడుతూ నాగార్జునుడి చెంత దూసుకుపోతుంది. ఎగిసిపడుతున్న నీటి దృష్యంను సందర్శకులు తమ వెంట ఉన్న చరవాణీల్లో సెల్ఫి తీసుకుంటూ సందడి చేస్తున్నారు. ఈక్రమంలోనే శనివారంనాడు సాయంత్రం 6 గంటల సమయానికి డ్యాం నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.4385 టియంసిలుగా నమోదు అయింది. శ్రీశైలం రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విధ్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. డ్యాం 1 గేటును 10 అడుగుల ఎత్తుమేరకు ఉంచి దాని ద్వారా 27,800 క్యూసేక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. ఎగువన ఉన్నా జూరాల విధ్యుత్ ఉత్పత్తి గుండా 27,441 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 13,338 క్యూసేక్కులు హంద్రీ నుండి 250 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది. వచ్చిచేరుతున్న వరద నీటిని ఇంజనీర్లు అంచనవేస్తున్నారు.



## ఆదోని జిల్లా కాకుండా వెనక్కి లాగుతున్నారు..!?

**: సంచలన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.**



**ఆదోని నవంబర్ 01 ప్రభాతవార్త :**
ఆదోని పుర ప్రజలు ఆదోని ని జిల్లా గా చూడటము కలాని ఆ కలను కలగానే మిగిల్చే విధంగా కొందరు జిల్లా కాకుండా వెనక్కి లాగుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావేదికలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదోని అభివృద్ధి చేసుకునేందుకు పార్టీలకు అతీతంగా ప్రజా అభిప్రాయం తీసుకునేందుకు ప్రజా వేదికను మున్సిపల్ కౌన్సిల్ అల్ నందు నిర్వహించారు. ప్రజా వేదికలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవి శెట్టి ఆదోని నీ జిల్లాతో పాటు మెడికల్ కాలేజీ మున్సిపల్ కాంప్లెక్స్ లను పూర్తి చేసి ఆదోని ప్రజల సమస్యను పరిష్కరించిన వాడైతావని మీ పేరు చీర కాలంగా ఉంటుందని అన్నారు. ఆదోని పట్టణంలో ట్రాఫిక్ సమస్య పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు కొందరు కొందరు అభిప్రాయపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా చేయాలని అదేవిధంగా ఆదోని జిల్లా చేయాలని అసెంబ్లీలో మాట్లాడాలని అలాగే మంత్రులతో కూడా ఆదోనిని జిల్లా చేయాలని కోరానని నువ్వు ఆదోని జిల్లా కావాలని ఎంత అభిప్రాయపడుతున్నావో అంతకంటే ఎక్కువమంది జిల్లా వద్దని వెనక్కి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదోని ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ఆదోని జిల్లా ఏర్పడేంత వరకు పోరాడుతానని అన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం..

**: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు**



**కర్నూలు, నవంబర్ 01, ప్రభాతవార్త:**
తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని కర్నూలు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి. హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రం రావాలన్న ఉద్దేశ్యంతో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. భాష ఆధారంగా ఏర్పడిన మొట్టమొదటి రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రమని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1న ఏర్పడినప్పటికీ, పొట్టి శ్రీరాములు గారి ప్రాణత్యాగం వల్ల 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. అలాంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, సిఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.103.82 కోట్ల.. పెన్షన్ల పంపిణీ

**: పెన్షన్ లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్న అధికారులు**
**: లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేసిన కలెక్టర్, ఎంపీ..**

**కర్నూలు, నవంబర్ 01, ప్రభాతవార్త :**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నవంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 904 మందికి రూ.103.82 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. శనివారం ఉదయం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో కలెక్టర్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. నూర్జబి, బోయ పద్మావతి లకు వితంతువు పెన్షన్, ఖాజా హుస్సేన్, అజ్గర్ బాషా లకు వికలాంగుల పెన్షన్, మహబూబ్ బాషా కు వృద్ధాప్య పెన్షన్ లను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి అందుతున్నదా అని ప్రశ్నించారు. అజ్గర్ బాషా తన వైకల్య సర్టిఫికేట్ రైలు ప్రయాణంలో పోగొట్టుకున్నానని తెలియజేయగా, వెంటనే కలెక్టర్ ఎంపిడిఓను అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లే దారుల నిర్మాణం, మాదాసి, మదారి కురువల కుల ధ్రువపత్రాల జారీ, భూ సమస్యల పరిష్కారం వంటి విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని



కలెక్టర్ తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్ లు అందేలా చర్యలు చేపడుతున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, తహసిల్దార్ రమేష్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో వైభవంగా.. కార్తికమాసోత్సవాలు

**శ్రీశైలం ప్రాజెక్టు,నవంబరు1,ప్రభాతవార్త :**
శ్రీశైలక్షేత్రంలో కార్తికమాసోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ ఆలయాలు పుష్పాలంకరణతో కనువిందుగా అలంకరించారు. సాయంకాలం ఆలయ ప్రధాన ధ్వజస్తంభంకు పూజల అనంతరం ఆకాశ దీపంను అర్చకస్వాములు వెలిగించారు. కార్తిక అఖండ శివభజనలు జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు చేరుకున్నారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి కార్తిక దీపాలను నీటిలో వదిలారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలయ గంగధర మండపం వద్దకు చేరుకొని కార్తికదీపాలను వెలిగించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థంకు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో



కంపార్టుమెంట్లు అన్ని నిండిపోయాయి. రద్దీ ఎక్కువగా ఉండడంతో దర్శనం అలస్యంగానే సాగింది. క్షేత్రపురవీదులన్ని భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

## నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం : మంత్రులు

**నంద్యాల, నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి :**
మొంథాతుపాన్ ప్రభావము వల్ల పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు బాతిత కుటుంబానికి న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రులు బిసిజనార్ధనరెడ్డి యన్‌యండి ఫరూక్‌లు అన్నారు. శనివారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలుక్ల మొంతా తుఫాన్ ప్రభావము వల్లనష్టపోయిన పంటలు పొలాలు నష్ట ప్రభావిత ప్రాంతాలపై జిల్లా కలెక్టరు రాజకుమారని జేసి కార్తీక్ నందకోట్కూరు శాసన సభ్యులు గిత్తాజ యసూర్యలతో కలిసి సంయుక్తంగా అదికారులతో సమీక్షించారు. అనంతరము విలేకర్లతో రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ తుపాన్ ప్రభావము వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రదానంగా పంట నష్టము చోటు చేసుకుందని నిష్పక్షపితముగా వ్యవసాయ శాఖ అదికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టపు అంచనాలను ఖచ్చితంగా లెక్కించి నివేదికలు సమర్పించాలని అదేశించామని చెప్పారు. రైతులందరికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో న్యాయం చేస్తుందని మంత్రి బిసి హామీ ఇచ్చారు. వాగులు వంకలు మరియు కుందూ నది పొంగి ప్రవహించడము నేపద్యములో రివర్స్ స్ట్రాటజీ ద్వారా నీటిని మళ్లించడము వల్ల నంద్యాల పట్టణానికి పెద్దప్రమాదము నుండి కాపాడగలిగామని తెలిపారు. తుపాన్ ప్రభావము కారణంగా మున్సు పాల్టికి కూ౦ గణనీయంగా నష్టము సంభవించినట్లు చెప్పారు. ప్రాణ అస్తి నష్టము జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని ఈ నేపద్యములోముఖ్యమంత్రి నిత్యం పర్యవేక్షిస్తూ జొల్లా యంత్రంగానికి సమయానుకూల అదేశాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ యంత్రంగ సమన్వయంతోయవ్యవహరించడముతో ప్రజలను సురక్షితంముగా కాపాడగలిగామన్నారు. తుపాన్ సమయంలో వాగుల్లో పొంగిపోర్లుతున్న నీరు రోడ్లపై ప్రవహించడముతో కొంత కాలంపాటు రాకపోకలు నిలిపి వేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో జరిగిన మొత్తం పరిస్తితిని ముఖ్య మంత్రికిసమగ్రంగా నివేదిస్తామని తెలిపారు. తుపాన్ సమయంలో జిల్లా కలెక్టరు రాజకుమారి మరియు అదికారయంత్రాంగము రాత్రింబగల్లు



శ్రమించి పరిస్థితిని సమర్దవంతముగా నియంత్రించారని మంత్రులు ప్రసంశించారు. ప్రజల భద్రత పంట రక్షణ మౌళిక వసతుల పునరుద్దరణ దిశగా అదికారులు నిరంతరము కృషి చేస్తున్నారని తెలిపారు. రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిజనార్దనరెడ్డి మాట్లాడుతూ జిల్లాఓ పంట నష్టపోయిన రైతులు అందోళన చెందాల్సిన అవసరము లేదని ప్రభుత్వం ప్రి ఒక్కరిని అదుకుంటుందన్నారు. తుపాన్ ప్రభావము ఎక్కుగా ఉండే ప్రాంతాలనే ముందుగనే అంచనా వేసి అదికారులు అప్రమత్తం చేసినట్లు చెప్పారు. వరద నీరు రివర్స్ దిశగా మళ్లించే విదముగా ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకున్నప నీరు పారుదల శాఖ అదికారుల పనితీరు ప్రశంసనీయమన్నారు తుపాన్ సమయంలో జిల్లా యంత్రంగం వ్యవహరించిన తీరు ఒక కేస్ స్టడిగా నిలిచిందన్నారు. దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునివెళ్తానన్నారు. ప్రజారవాణాకు ఇబ్బబది లేకుండా రహదారుల మరమ్మతు పనులు తక్షణం చేపట్టాలని అర్‌అండ్‌బి అదికారులు నష్టం అంచనా వేస్తే అవసరమైతే ప్రత్యేక నిదులు కేటాయించి రోడ్లను అబివృద్ధి చేస్తామన్నారు. ఒక బాద్యత గల ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు పనితీరు అందరికి అదర్శమన్నారు. అర్ధరాత్రి 2గంటలకైనా సయివాలయంలో ఉండి ప్రతి జిల్లాయంత్రాంగాన్ని పర్యవేక్షించిన అయనకు అబినందనలు తెలిపారు. అలాగే పవన్‌కళ్యాణ్‌లోకేస్ పైతము తుపాన్ ప్రబావిత ప్రాంతాల్లో పర్యవేక్షించారని చెప్పారు. ఇంత పెద్ద విపత్తు సమయంలో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన సందర్భంలో విమర్శలు చేయడము దరుదృష్ట మకరమన్నారు. ప్రతిపక్షంలోఉన్నా అదికారపక్షంలో ఉన్నా ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి ఉండే నాయకుడు చంద్రబాబునాయుడు అని తెలిపారు. గతంలో ప్రిపక్షనేతగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లాలో తుపానన ప్రబావిత ప్రాంతాల్లో ప్రజలకు భరోపా ఇచ్చిన నాయకుడే అని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి హోదాలో కూడా తన అనుభవముతో ప్రభుత్వయంత్రాంగాన్ని సమన్వయంతో ముందండి నడిపించిన అయన ప్రతిభవలనే రాష్ట్రంలో ప్రాని, అస్థి నష్టం లేకుండా బయటపడగలిగామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అదేశాల మేరకు ఎటువంటి విపత్తు సంభవించకుంగడా పూర్తిస్థాయిలో నిరోదక చర్యలు చేపట్టినల్లు చెప్పారు. జిల్లాలో30మండలాలు ఉండగా 27మండలాల్లో వరద ప్రబావానిక గురి అయ్యాని సుమారు 244 గ్రామాలు వర్షాల వల్ల నష్టపోయినట్లు వివరించారు.




## రాములవారి కృపతో.. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలి

**– మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, నవంబరు 1, ప్రభాతవార్తః**



శ్రీరాముల వారి ప్రతిష్ఠ విగ్రహావిష్కరణ ద్వారా రామ రాజ్యం రావాలని, రాములవారి కృపతో రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం 13 అడుగుల శ్రీరాములవారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్‌తో పాటు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలులో అతిప్రాచీనమైన రామాలయానికి సంబంధించిన అభివృద్ధిలో అన్నివిధాలుగా సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. అంతకు ముందు మంత్రి టీజీ భరత్, టీజీ వెంకటేష్‌లకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే 13 అక్షరాలకు సంకేతంగా 13 అడుగుల శ్రీరాములవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ఈ స్వామిని సేవిస్తు 13 సార్లు ప్రదక్షిణం చేసిన వారికి వారు కోరిన కోర్కెలు తీరుతాయని అయోధ్య రామ జన్మభూమి శ్రీరామ మందిర నిర్మాణ సమితిలో కీలకపాత్ర పోషించిన శ్రీపెజావర మఠం పీఠాధిపతి స్వామిజీ తెలియజేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, కరివేన సత్రం కార్యదర్శి డా.వేణుగోపాల్, శ్రీమేడా సుబ్రమణ్యం (సుబ్బిస్వామి), మాంటిస్సోరి పాఠశాలల అధినేత రాజశేఖర్, విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, కెడ్రాయ్ కర్నూలు చైర్మన్ గోరంట్ల రమణ, మాళిగి భానుప్రకాష్, చిల్కూరు నందకిశోర్, సత్యప్రియ, దోమ రాంప్రసాద్ పాల్గొన్నారు.



# అధికారులుగా దేవుడిచ్చిన అవకాశం.. పరిపాలనలో మానవీయ కోణం ఉండాలి..!

: అఖిల భారత సర్వీసుల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నవంబర్ 01, ప్రభాతవార్త : అఖిల భారత సర్వీసుల అధికారులుగా దేవుడిచ్చిన మంచి అవకాశం దక్కిందని, సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 15 మంది ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐసీఎఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందం జిల్లాలో పర్యటన ప్రారంభించింది. వీరు కల్లూరు మండలం పెద్దటేకూరు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం, కర్నూలు రూరల్ మండలం గార్గేయపురం, కర్నూలు మున్సిపాలిటీ లోని కార్యకలాపాలను పరిశీలించను న్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పర్యటన కొనసాగనుంది. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు కలెక్టర్‌తో సమావేశ మయ్యారు. జిల్లా ప్రాముఖ్యత, పర్యాటక ప్రాంతాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కలెక్టర్ వారికి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిపాలనలో మానవీయ కోణం కీలకమని, ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించడం ద్వారా ఉత్తమ పరిపాలన సాధ్యమవుతుందని తెలిపారు. సానుకూల దృక్పథంతో పని చేస్తూ, తాము పని చేస్తున్న ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, అలాగే 15 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

## అదునుకోసం..ఎదురుచూపు.!

(మొదటి పేజీ తరువాయి ) : పని తాము చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో అసంతృప్తులు ఒక్కటై ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించుకుని కొన్ని నియోజకవర్గాల్లో ఇన్చార్జ్‌లకు వ్యతిరేకంగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.. దీనికి స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకోవడానికి అన్ని రకాల ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు పట్టు ఉండేది ఇన్చార్జ్‌లకు పట్టు ఉండేది తేల్చుకోవాలని అనుచరులతో చర్చిస్తున్నారు. మొత్తానికి జిల్లాలో తమ సత్తా చాటుకోవడానికి అదును కోసం పలువురు తమకు పట్టు ఉండేది.. ఇన్చార్జ్‌లకు పట్టు ఉండేది తెలుసుకోవాలని కొందరు తమ అనుచరులతో చర్చిస్తున్నారు. మొత్తానికి జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో తమ సత్తా చాటుకోవడానికి అదును కోసం రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి.

## ఆంధ్రప్రదేశ్‌ను క్రీడలను ప్రపంచంలోనే.. మొదటి స్థానంలో నిలుపుద్దాం..!



ఆత్మకూరు, నవంబర్ 1,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ క్రీడలను ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిపే విదంగా నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు అన్ని విదాలుగా అండగా ఉంటుందని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా అన్నారు. 25-26 సంవత్సరంలో జరిగిన యూత్ గేమ్స్ ఫేడరేషన్ నేషనల్ వాలీబాల్ చాంపియన్ షిఫ్‌లో గోవా రాష్ట్రంలో ఆత్మకూరు క్రీడా కారులు విజయం సాధించడం హర్శించదగ విషయమని కొనియడారు. ఈ టీమ్‌లో అమరావతిలోని ప్రముఖ చలపతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఆత్మకూరుకు చెందిన జిన్ను కాశీం మనవుడు పఠాన్ రెహాఖాన్ ఉన్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి వరకు చదివి క్రీడలపై మక్కువ పెంచుకున్న వాలీబాల్ క్రీడలో గోవా, మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడుకు చెందిన జట్లలో పాల్గొనే మహారాష్ట్ర టీమ్ మీదుగా సీనియర్స్ విభాగంలో ఆంధ్రటీమ్ గెలవగా కబడ్డీ విభాగంలో ఉత్తరప్రదేశ్ మీద ఆంధ్ర టీమ్ పోటీ పడి రనర్స్‌గా నిలవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున వాలీబాల్ కబడ్డీ విభాగంలో గెలుపొందిన జట్లకు గోవా క్రీడా శాఖ మంత్రి రమేష్ తవాడ్కర్ చేతుల మీదుగా గెలుపోందిన విజేతలకు సర్టిపికేట్‌లు పంపిణి చేశారు. డిసెంబర్ చివరిలో నేపాల్ జరిగే అంతర్జాతీయ వాలీబాల్ యూత్ గేమ్స్ పేడరేషన్ ఇండియా ఈవెంట్‌లో గెలుపోందిన వారు పాల్గోనడం జరుగుతుందని వివరించారు. త్వరలో ఆంధ్ర క్రీడా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎపి స్పోర్ట్స్ ఆథారిటి చైర్మన్ అనిమిని రవినాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని కలవనున్నట్లు తెలియజేశారు. వీరి వెంటా అంతర్జాతీయ వాలీబాల్ లెవెల్ శిక్షణకారులు నక్క శ్రీనివాసులు యాదవ్, చలపతి కళాశాల పిజికల్ డైరెక్టర్ రాజా, గౌస్‌ఖాన్, పాల్గోన్నారు.



## టీడీపీ పాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



గోనెగండ్ల, నవంబరు 1, ప్రభాతవార్త : టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి పాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి లోని కున్నూరు గ్రామంలో ఆనయ పర్యటిం చారు. మాచాపురం కున్నూరు గ్రామాల మధ్య ఉన్న చెరువు నీటితో నిండి ఉండటంతో చెరువులో గంగాపూజలు చేసి జలహరతీ ఇచ్చారు. ఈ నీటితో పంటలు సకాలంలో పండించుకోవాలని నీటి సమస్య తీరిందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో ఎన్టీఆర్ బరోసా ఫించన్‌లను పంపిణీ చేశారు. గ్రామంలోని వీదులలో తిరిగి ప్రజా సమస యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎంవీఎస్ స్కీం కింద రూ.19.5 కోట్లతో 14 గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండల కేం ద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధి లోని పలు గ్రామాలలో జలజీవన్ మిషన్‌తో తాగునీటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామాభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన హమీలను అమలు చేసేందుకు టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎర్పడిన ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్ల మండలం లోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీ రోడ్డు డ్రైనేజి ఏర్పాటు చేశారని తెలిపారు. ఆర్డీఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్‌లో సీఎం ఆర్డీఎస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి కున్నూరు రమణచౌదరి, హెచ్ కైరవాడి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, నజీర్‌సాహెబ్, రాంపురం రఫిక్, ఐరన్‌బండ మాభాషా, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## జగ్గాపురంలో పెన్షన్లు పంపిణి



నందవరం, నంబరు 1, ప్రభాతవార్తః మండల పరిధిలోని హలహర్వి పంచాయితీలో గల మజరా గ్రామం జగ్గాపురంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు ప్రతినెల 1వ తేదిన పంపిణి చేస్తున్న పెన్షన్ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గోపాల్ పాల్గొన్నారు. వికలాంగులకు, వితంతువులకు, వృద్దులకు పెన్షన్లు ప్రతినెల ఒకటవతేదిన పంపిణి చేస్తున న్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. గ్రామ తెలుగుదేశం యువ నాయకులు రుద్రముని రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు భావితరాలు తెలుసుకోవాలి..

: మంత్రి టీజీ భరత్

కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 01, ప్రభాతవార్త :



దేశం కోసం, రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల జీవితం గురించి అందరికీ తెలియాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా చిన్న అమ్మవారి శాల వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుచేయాలన్న ఆలోచన పొట్టి శ్రీరాములు చేశారన్నారు. తెలుగు ప్రజల కోసం ఆయన ఎంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. ఇంతటి గొప్ప వ్యక్తుల గురించి భావితరాలకు కచ్చితంగా తెలియాలన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక కులానికి కాకుండా ప్రజలందరి వ్యక్తి అని టీజీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే

– ముఖ్యఅతిథిగా హాజరయిన బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, నవంబరు 1, ప్రభాతవార్తః



ప్రతిఒక్కరు ఒక లక్ష్యాన్నిఏర్పాటు చేసుకొని పట్టుదలతో శ్రమిస్తే విజయం మీ సొంతం అవుతుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అనా న్నరు. డిగ్రీ కళాశాల నందు శనివారం ప్రెషర్స్‌డే కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీసీ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కళాశాలకు చేరుకున్న బీసీ రాజారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లతిత ఆధ్వర్యంలో అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర ్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ కాలం ఎంతో విలువైందన్నారు. సమయంలో తప్పటడుగులు వేయకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. 10 నుంచి 25 సంవత ్సరాల వయసులోపు మనం తీసుకునే సరైన నిర్ణయాలే మన వందేళ్ళ భవిష్యత్తుకు పునాదిలాంటిదన్నారు. ప్రతిఒక్కరికి స్నేహితులు అవసరమని అయితే చేడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు అష్టకష్టాలుపడి పిల్లలను చదివించుకుంటున్నారని వారి ఆశలను నమ్మకాన్ని వము ్మచేయకుండా ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. చదువు ప్రతిఒక్కరికి ఎంతో అవసరమని చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. కడప జిల్లా నందలూరులో కనీసం వీధి దీపాలు కరెంటు సమయంలో లాంతరు వెలుగుల్లో చదువుకొని ఐదుగురు ఐఏఎస్ సాధించారన్నారు. అబ్దుల్ కలాం నిరుపేదకుటుంబంలో జన్మించి ప్రముఖ సైంటిస్టుగా దేశానికి ఎంతో సేవలు అందించి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారన్నారు. అలాంటి వారిని ఆదర ్శంగా తీసుకొని విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంటుందన్నారు. ప్రతిఒక్కరు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. దినపత్రికలు, పుస్తకపఠం, దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. జ్ఞానంతో పాటు లోకజ్ఞానం కూడ ఎంతో ముఖ్యమన్నారు. పుస్తకాలు చదవడం దా ్వరా జ్ఞానం లభిస్తే చదువు ద్వారా లోకజ్ఞానం నేర్చుకో వాలన్నారు. బనగానపల్లె డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిని ్సపాల్ లలిత ఆధ్వర్యంలో శాలువలు కప్పి పూలమాలలతో సత్కరించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిక సత్య ప్రపూర్ణ, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ మహమ్మద్ గౌస్, డా.బడేసాహేబ్, డా.వసుంధరమ్మ, డా.నీతమ్మ, డా.సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, డా.రామకృష్ణ, కౌసల్యదేవి, వరలక్ష్మీ, డా.నాగతిమ్మయ్య, శ్రీరామన్న, రవికుమార్, రుశేశ్వరుడు, ఆంజనేయులు, మాధవి, ఫాతిమా, నవీన్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చూపుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## స్కూటీని ఢీకొట్టిన టెంపో ట్రావెలర్..

– అక్కడికక్కడే వ్యక్తి మృతి – కేసు నమోదు చేసిన పోలీసులు



మంత్రాలయం, నవంబరు01, ప్రభాతవార్త; మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాల మేరకు.... కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా గట్టు బిచ్చాలి గ్రామానికి చెందిన భీమ్‌రావు(44)అనే వ్యక్తి తన సొంత పనినిమిత్తం పెద్దకడబూరు మండలం ముచ్చగిరి గ్రామానికి స్కూటీపై బయలుదేరాడు. మాధవరం గ్రామం వద్ద వెళుతుండగా బెంగళూరు పట్టణం నుంచి మంత్రా లయం వస్తున్న టెంపో ట్రావెలర్ అతివేగంగా వస్తూ స్కూటీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాంలో స్కూటీపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసకుఉన్న మాధవరం పోలీసులు ప్రమాదం జరిగిన స్థలానికి చేరుని వివరాలు సేకరించారు. మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వ్యక్తికి భార్య అంబిక, నలుగురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## ప్రజల ఇంటి వద్దకే పింఛన్లు...

: పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి – ఐటీడీపీ అధ్యక్షుడు మలిగే విజయ్



గడివేముల, నవంబర్01, ప్రభాతవార్త; కూటమి ప్రభుత్వం అందించే పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని గని ఐటీడీపీ అధ్యక్షుడు మలిగే విజయ్ కోరారు. శనివారం ఆయన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్‌దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పింఛన్లకు అర్హత ఉండి రాని వారు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం త్వరలోనే అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రతినెలా ప్రజల ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నామన్నారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీఆరంగంలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

– మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య పిలుపు



మంత్రాలయం, నవంబరు01, ప్రభాతవార్త; క్రీడారంగంలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. దీపావళి పండగ సందర్భంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురెడ్డి సోదరుల ఆదేశాల మేరకు హెలిప్యాడ్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించిన విషయం విధితమే. ఈ పోటీల్లో గెలుపొందిన విన్నర్ జట్టు ఎమ్మిగనూరు 11 టీంకి రూ.30 వేల నగదు, రన్నర్ జట్టుగా నిలిచిన మంత్రాలయం సుశమీంద్ర-11కి రూ.20 వేలు నగదును ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురంరెడ్డి సోదరుల ఆదేశాల మేరకు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైఎస్సార్సీపీ నాయకులు గుడికల్లు మారెప్ప చేతులమీదుగా క్రీడాకారులకు అందజేశారు. అంతకముందు ఆర్గనైజర్ బాలరాజు, క్రీడాకారులు ఇరువురికి పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.

## యాగంటిలో గోవా గవర్నర్ సోదరి పూజలు



బనగానపల్లె, నవంబరు 1, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమై శ్రీయాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు గోవా గవర్నర్ ఆశోక్‌గజపతిరాజు సోదరి సునీత శ్రీఉమామహేశ్వరస్వామివారి దర్శనార్థం శనివారం విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో పాండు రంగారెడ్డి, యాగంటి పల్లె ఉప సర్పంచ్ మౌలీశ్వర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మహేష్‌శర ్మ, సత్యనారాయణశర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్రశర్మ, చిన్న, దేవుడు, ప్రవీణ్‌శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

## కోటపాడులో ప్రాజ్ పెన్షలు మంజూరు



కొలిమిగుండ్ల, నవంబర్ 1, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో భర్త చనిపోయిన వితంతు మహిళలకు ప్రభుత్వ పెన్షన్ మంజూరు కావడంతో చేత శనివారం రోజు గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ ప్రచార కార్యదర్శి ఎంవి శివరామిరెడ్డి, హనుమంతు గుండం సింగిల్‌విండో ప్రసిడెంట్ శివారెడ్డి, వివిన్ చౌదయ్య, వెంకటమోహన్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి

కొత్తపల్లె, నవంబరు 1, ప్రభాతవార్తః



వర్షాల వల్ల పంటలు దెబ్బతినకుండా యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ అధికారి చందన రైతులకు సూచించారు. ఆమె శనివారంమండల పరిధిలోని ముసలిమడుగు పెద్దగుమ్మా డాపురం గ్రామంలో మునగ పంటను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వర్షాలు సమయంలో మురుగునీటిని బయటకు పంపాలన్నారు. అలాగే వాలిపోయిన మునగ మొక్కలకు కర్రలతో ఊతం ఇవ్వాలన్నారు. వేరుకుళ్ళ రోగం రాకుండా రెడోమిల్ గోల్డ్ 1 ఎంఎల్ లీటరు నీటికి చొప్పున మొక్కల మొదల్లో పోయాలన్నారు. ఇతర పంటల్లో కూడ అధికారులు సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ముసలిమడుగు ఎంపీఈవో గౌరమ ్మ, గుమ్మాడాపురం ఉద్యాన సహాయకులు స్వామి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర నూతన బ్రహ్మసూత్ర లింగేశ్వర ప్రతిష్టకు విరాళం

– రూ.75 వేలు విరాళంగా అందించిన వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి



కౌతాళం, నవంబరు01, ప్రభాతవార్త; మండలకేంద్రమైన కౌతాళంలోని శ్రీ రామలింగేశ్వర నూతన బ్రహ్మసూత్ర లింగేశ్వర ప్రతిష్ట సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి శనివారం రూ.75 వేలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా, పూలమాలలు వేసి సన్మానిం చారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ భక్తిభావంతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఉప సర్పంచ్ సత్రి తిక్కయ్య, మాజీ హైస్కూల్ చైర్మన్ వడ్డే రాము, వడ్డే చిన్నఉసేని, మండల నాయకులు సమ్మద్, ఉమాపతి, సూరప్ప, పావడ ధని, వడ్డే అంజి, బెస్త నాగరాజు, ఎన్టీఆర్ నగర్ బాషా, మదిరి ఎంపీటీసీ ముక్కన్న, వలంటరీ రామకృష్ణ, వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్‌లింగ, ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి

– టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్



దేవనకొండ, నవంబర్01, ప్రభాతవార్త; కూటమి ప్రభుత్వం అందించే పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రమైన దేవనకొండలో ఇంటింటికి తిరుగుతూ పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్‌దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పింఛన్లకు అర్హత ఉండి రాని వారు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం త్వరలోనే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తులసిమోహిని పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవాలి

– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి – రూ.16.95 లక్షల చెక్కులు పంపిణీ

మంత్రాలయం, నవంబరు01, ప్రభాతవార్త;



నియోజకవర్గంలోని అర్హులైన వారందరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను తప్పకుండా వినియోగించుకోవలని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మంచాల సొసైటీ చైర్మన్ రామ కృష్ణారెడ్డిలు అన్నారు. శనివారం మాధవరం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో మంత్రాలయం మండలంలో 13 మందికి గానూ రూ.5.25 లక్షలు, కౌతాళం మండలంలో ముగ్గురికిగానూ రూ.74 వేలు, కోసిగి మండలంలో 17 మందికి గాననూ రూ.7.02 లక్షలు, పెద్దకడబూరు మండలంలో 9 మందికి గనాఊ రూ.3.94 లక్షలు, మొత్తం 42 మందికి గానూ ర.16.95 లక్షలు చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాఘవేంద్రరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నాయకులు చావడి వెంకటేష్, లక్ష్మయ్య, అడ్వకేట్ విజయ్‌కుమార్, పోలిశివ, హుసేని తదితరులు పాల్గొన్నారు.

## 4న మండల సర్వసభ్య సమావేశం

– ఎంపీడీఓ జ్యోతి

దేవనకొండ, నవంబరు01, ప్రభాతవార్త;



ఈనెల 4వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్, గృహ నిర్మాణం, వ్యవసాయం, ప్రాథమిక విద్య, ఉపాధిహామీ పథకం, పారిశుద్ధ్యం, వెలుగు, ప్రజారోగ్యం, పశుపోషణ, స్త్రీ శిశు సంక్షేమం, మార్కెట్‌యార్డు, రెవెన్యూ, పౌర సరఠాలు, పంచాయతీరాజ్, విద్యుత్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా మండలంలోని ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## బ్రహ్మం గారి కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శం



బనగానపల్లె, నవంబరు 1, ప్రభాతవార్తః మండలంలోని పలుకూరు గ్రామంలో స్థానిక రామాలయం నందు శ్రీజెకెఆర్ సంక్షేమ అధ్యక్షులు శ్రీజెఎస్ఎస్ బ్రహ్మనందాచారి బ్రహ్మంగారి జయంతి ఉత్స వాలను పురస్కరించుకొని బ్రహ్మంగారి కాలజ్ఞాన విశిష్టతపై సదస్సు నిర్వహించడం జరిగింది. మొదట బ్రహ్మంగారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈసందర ్భంగా బ్రహ్మనందాచారి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శమని భూత వర్తమానం తెలియజేసిన దేవాదిదేవుడు వీరబ్రహ్మేంద్రస్వామిని ఇటువంటి స్వామి మన బనగానపల్లెలో నివసించడం మన ప్రజలు చేసుకున్న అదృష్టమని బ్రహ ్మంగారి జయంతి అరాధన ప్రభుత్వ పరంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఆయన జ్ఞా పకార్థం ఒక జిల్లాకు గానీ, యూనివర్శిటికి పేరు పెట్టాలని ప్రభుత్వాలకు బ్రహ్మనందాచారి విజ్ఞప్తి చేశారు. నేలమఠం, చింతమానిమఠం మఠాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, రవ్వలకొండను పర్యాటప్రాంతంగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పూజారి శ్రీనివాసులు, రామయ్య అచారి, లక్ష్మన్న, బాలన్న, ఆంజనేయులు, కరెంటు రాజు, బ్రహ్మంగారి భక్తబృందం పాల్గొన్నారు.

## ఇండస్ట్రీయల్ విజిట్‌లో గురుకులం విద్యార్థినీలు



వెల్దుర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త : డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం 9,10, ఇంటర్ విద్యార్థినీలు ప్రిన్సిపాల్ జి.లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన శనివారం ఇండస్ట్రీయల్ విజిట్ చేశారు. ఐటిఐటిఎస్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ ట్రేడ్‌లపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీలక్ష్మీ ప్రింటింగ్ ప్రెస్, సోలార్ ఇండస్ట్రీ, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ప్యూరిఫైర్ వాటర్ పరిశ్రమను సందర్శించారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ప్రయోగాత్మక పరిజ్ఞానం పెరుగుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శైలేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ జి.సౌజన్య, కె.రాజమ్మ పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

రుద్రవరం, నవంబరు 1, ప్రభాతవార్తః రుద్రవరం ఆదర్శపాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన విద్యార్థుల కోసం క్షేత్రసందర్శన (ఫీల్డ్ విజిట్) అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతిప్రియ అధ్వర్యంలో శనివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మండలంలోని నర్సాపురం గ్రామ సమీపంలో వ్యవసాయ క్షేత్రాలు, పర్యావరణ సంబంధిత కేంద్రాలను సందర్శించి అచరణాత్మక జ్ఞానాన్ని తెలుసుకున్నారు. సీనియర్ టీజీటీ రజనీ, పీడీ శ్రీనివాసులు విద్యార్థులకు వ్యవసాయం పట్ల పరిశీలన, రికార్డింగ్ విశ్లేషణ పద్ధతులపై మార్గదర్శనం చేశారు. ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఇలాంటి ఫీల్డ్ విజిట్ విద్యారు ్థల్లో పరిశోధనాత్మక ధృక్పదం సృజనాత్మకత ప్రాక్టికల్ నాలెడ్జిని పెంపొందిస్తాయన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు అనుభవాత్మక అభ్యాసం కూడ అత్యవసరం అన్నారు. ఈకార్యక్రమం విజయవంతంగా సాగడానికి సహకరించిన మా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, అగ్రికల్చర్ ట్రైనర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# రాష్ట్రంలో ఆత్మకూరు సిఐ డి.రాముకు అరుదైన గౌరవం



**ఆత్మకూరు, నవంబర్01, ప్రభాతవార్త:** మొంథా తుపాన్‌లో రాష్ట్రంలో నంద్యాల జిల్లా పోలీసుల పనితీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తుపాన్‌లో గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి పట్టణ ప్రజల వరకు అన్ని విదాలుగా పోలీసు సేవలు అందించిన ఆత్మకూరు అర్బన్ సిఐ డి.రాముకు రాష్ట్రంలోనే అరుదైన గౌరవం దక్కింది. శనివారం విజయవాడలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సిఐ రామును అభినందించి ప్రశంస పత్రం, ప్రతిభ ఆవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. సిఐ రాము మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ ఆదేశాలతో ప్రజలకు మొంథా తుపాన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాత్రిపగలు కష్టపడి ప్రజల సంరక్షణ కోసం పోలీసులు సైనికుల్లా పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నల్లమల అడవి ప్రాంతంలో ఆత్మకూరు - దోర్నాల జాతీయ రహదారిపై సిద్దాపురం అలుగు ఉప్పొంగి ప్రవహిస్తున్న ఉదృత్తను ముందస్తుగానే పసికట్టి పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాహనదారులకు ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఆత్మకూరు అర్బన్ పరిధిలోని కురుకుంద, కొట్టాలచెరువు, వడ్లరామాపురం గ్రామాలలో మొంథా తుపాన్‌లో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులను సమన్వయం చేసి రోడ్లు, పంట పొలాలు పరిశీలన చేసి ప్రజలతో ముఖాముఖిగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగిందన్నారు. మొంథా తుపాన్‌లో ఉధృత్తంగా ప్రవహించిన భవనాశివాగు వాహనదారులకు ప్రజలకు రాకపోకలకు అంతరాయంగ ఏర్పడడంతో నదులు, చెరువులు, విఆర్ఎస్పీ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో కొన్ని ప్రాంతాలు జలమయంగా మారీ రవాణ స్థంభించి పోయిందన్నారు. ఈ అవకాశం రావడం హర్శించదగ విషయమని అన్నారు. పోలీసు శాఖలో నా సేవలను గుర్తించి పోలీసు ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా సిఎం చేతుల మీదుగా ప్రతిభ ఆవార్డు, చిరు ఘన సత్కారం చేయడంపై రాష్ట్ర ముఖ్య మంత్రికి, శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి పోలీసుశాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

**శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అభినందనలు..**

ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్‌లో 11 నెలలో అర్బన్ సిఐగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు రక్షణ




సైనికుడిగా ఉంటూ నియోజకవర్గంలో పోలీసుశాఖలో నేను చేసిన మొంథా తుపాన్‌లో నా సేవలను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఇచ్చిన శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రుణపడి ఉంటానని అర్బన్ సిఐ రాము అన్నారు. శనివారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హజరైన సిఐ రాము ముఖ్యమంత్రి చేతుల మీదుగా తీసుకున్న ప్రతిభ వార్డును శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏకు ఇచ్చి మరో అరుదైన గౌరవం పొందారు. రాష్ట్రంలో నాకు పెద్ద గుర్తింపు రావడంతో ఆత్మకూరు ప్రాంత ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఏ ప్రత్యేకాభినందనలు తెలియజేశారు.

## అడ్డున్నాడనే నెపంతోనే భర్తను చంపిన భార్య

**- ముద్దాయిలను మిడియా ముందించిన కోడుమూరు పోలీసులు**



**కోడుమూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** భార్య భర్తల మధ్య ఏర్పిడిన మనస్పర్థల కారణంతోనే భార్య వరలక్ష్మి భర్త కమ్మరి దస్తగిరి ఆచారిని హత్య చేసిందని కోడుమూరు సి.ఐ తబ్రేజ్ తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఈ సంఘటనకు కారణమైన ముద్దాయిలను అరెస్టు చేసి మిడియా ముందుంచారు. ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సి.ఐ హత్యకు దారితీసిన విషయాలను వెల్లడించారు. గత 16 ఏళ్ల కిందట కోటకొండకు చెందిన కమ్మరి దస్తగిరితో దేవనకొండ మండలం చెలిమిచెలిమ గ్రామానికి చెందిన వరలక్ష్మీతో పెద్దలు పెళ్లి చేశారన్నారు. వీరి దాంపత్య జీవితానికి ఇద్దరు కొడుకులు,ఒక కూతురు సంతానం కలిగారన్నారు. వీరి దాంపత్య జీవితంలో అనేక సార్లు వీరి మధ్య గొడవలు, మనస్పర్థలతో పాటు చీటిమాటికి గొడవలకు దిగే వారన్నారు. భార్య వరలక్ష్మి కోటకొండ గ్రామంలో ఆశవర్కర్‌గా పనిచేస్తూ ఇటీవల కాలంలో ఆ ఉద్యో గాన్ని ఇతరులకు రెండులక్షల రూపాయలకు అమ్మిందన్నారు. ఈ డబ్బు రాగానే భార్య,భర్తలు కర్నూలులో నివాసం ఏర్పరుచుకొని జీవనం సాగి స్తున్నారన్నారు. అయినప్పటికీ వీరు పలుమార్లు గొడవలు పడేవారు. ఇందులో భాగంగా గత నెల 27వ తేదిన భర్త కమ్మరి దస్తగిరి భార్యకు పలుమార్లు పోన్ చేస్తే పనిచేయడం లేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో వెంటనే ఇంటికి వచ్చి బార్యతో గొడవ పడ్డారు. ఈ విషయంపై మండి పడ్డిన భార్య వారి బంధువులు కమ్మరి వీరేష్, కమ్మరి శేఖర్ల కలిసి కట్టెలతో తీవ్రంగా కొట్టారు. అంతే గాక రాత్రి హతునికి మద్యం సేవించి అదే రోజు రాత్రి కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ సరిహద్దు దగ్గర పొలం గట్ల దగ్గర పేడేసి హత్య చేసి ఉడాయించారని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి తాము ధర్యాప్తు చేశామన్నారు. తమ ధర్యాప్తులో బార్య వరలక్ష్మి భర్తను హత్య చేయించిందన్నారు. దీంతో తాము కమ్మరి దస్తగిరి హత్య కేసుకు సంబంధించిన నిందితులను గాలించామన్నారు. వీరిని శనివారం కోడుమూరు శివారు ప్రాంతంలో అనుమానస్పదంగా సంచరి ఇస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండుకు పంపు తున్నామన్నారు. ఈ సమావేశంలో కోడుమూరు ఎస్.ఐ డి. ఎర్రిస్వామిలు ఉన్నారు

## విధుల పట్ల విధేయుడు అంకితభావంతో చిప్పగిరిలో పోలీస్ సేవలు

**: పోలీస్ సేవలపై మండల ప్రజలు ప్రశంసలు బోగలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రజలు సన్మానం**



**చిప్పగిరి, నవంబర్, 01, ప్రభాతవార్త :** సత్యం ధర్మం న్యాయం అనే మూడు సింహాలను ప్రజలకు కళ్ళ ముందు కనిపించే విధంగా అసాంఘిక కార్య కలాపాలపై ఉక్కు పాదం మోపి పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చిన చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు విధులపై విధేయుడు అంకితభావంతో విధులు నిర్వహించాడని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఏపీ శ్రీనివాసులు చిప్పగిరి నుండి కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంతో మండల కేంద్రమైన చిప్పగిరిలో రాయల చరిత్ర గల దేవాలయం శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవాలయ అవరణంలో చరిత్రలో ఎవరికి చేయని సన్మానం చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులకు లభించింది. చిప్పగిరి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఎస్సై ఏపీ శ్రీనివాసులను భోగ లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి శాలువా పూలదండలతో సత్కరించి వేద పండితులతో ఎస్ఐ ఏపీ శ్రీనివాసులకు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా చిప్పగిరి గ్రామస్తులు మాట్లాడుతూ ఎస్సై ఏపీ శ్రీనివాసులు పోలీస్ సేవలో పోలీసు అంకితభావంతో నిర్వహించి పోలీస్ శాఖకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చాడని ఇలాంటి ఎస్ఐలు చాలావరకు అరదని పేర్కొన్నారు. ఆరు నెలల్లో ఫ్రాక్షన్ మండలమైన శాంతి భద్రతలు అరికట్టటలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని పోలీస్ అంటే ఏమిటి పోలీసులు ప్రజలు సంబంధాలతో కలిసిమెలిసి ప్రశాంత జీవనం ఏ విధంగా కొనసాగించాలి అనే విధానాన్ని ప్రజలకు తెలియజేసిన వ్యక్తి ఎస్ఐ ఏపీ శ్రీనివాసులని కొనియాడారు. విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన శ్రీ బోగలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయాలని కోరారు. చిప్పగిరి చరిత్రలో ఏ.ఎస్.ఐ. కు దేవాలయం వద్ద సన్మానం నిర్వహించలేదని ఎస్ఐ ఏపీ శ్రీనివాసులకు చిప్పగిరి ప్రసిద్ధిగాంచిన శ్రీ బోగలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రజలు తండోపదండాలుగా స్వచ్ఛందంగా కలిసివచ్చి సన్మాన కార్యక్రమం లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు విద్యార్థులు వృద్ధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్ఐ ఏపీ శ్రీనివాసులను సన్మానించారు.

## సైనికుల త్యాగాలకు కృతజ్ఞతలుసాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అందించండి..

**: రూ.3 లక్షల విరాళాన్ని అందజేసిన మహిళా సంఘాల సభ్యులు**



**కర్నూలు, నవంబర్ 01, ప్రభాతవార్త :** దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం కర్నూలు కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు రూ.3 లక్షల విరాళానికి సంబంధించిన మెగా చెక్‌ను జిల్లా కలెక్టర్‌కు అందించారు. ఈ మొత్తాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల 30 వేల మంది సభ్యుల నుండి ప్రతి ఒక్కరు రూ.10 చొప్పున సేకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు సామాజిక బాధ్యతగా ఫ్లాగ్ డే నిధికి విరాళం ఇవ్వడం ప్రశంసనీయం. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలి" అని అన్నారు. సైనిక కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలు, త్యాగాలు తనకు సన్నిహితంగా తెలిసిన విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు కూడా తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. డి.ఆర్.డి.ఇ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.పి.రమణారెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.సీతా బాయి, కార్యదర్శి బి.ఏ.భాగ్యలక్ష్మి, ట్రెజరర్ జి.అరుణ పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక, రాజకీయ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**కర్నూలు విద్య, నవంబరు 1, ప్రభాతవార్త:**



విద్యార్థులు రాష్ట్ర చారిత్రక, సామాజిక, రాజకీయ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అన్నారు. క్లస్టర్‌యూనివర్సిటి పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, చరిత్ర అధ్యాయశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలిరాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అని అనాటి నాయకుల చొరవ సమన్వయంతో తొలిబాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ అవతరణ దినోత్సవ కార్యక్రమాల వలన ప్రజల్లో భాషా సాంస్కృతిక, రాజకీయ ఐక్యతకు దోహదపడుతుందన్నారు. చరిత్ర అధ్యాపకులు ఎ.వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపాల్ హేమంత్, ఎ.సత్యనారాయణ, డా.మాదన్న, డా.ఫకృన్నిసాబేగం, డా.వి వింధ్యవాసిని దేవి, రాము దాసరి, డా.సోమశేఖర్, డా.సుజాత, డా.రోషన్, డా.శ్రీనివాస్, శశికళ, హేమలత, మోహార్, జహన్ పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**- ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, నవంబర్01, ప్రభాతవార్త;** లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని చింతకుంట, అర్ధగేరి గ్రామాల్లో ఆమె పర్యటించారు. గృహ నిర్మాణం పనులను పరిశీలించారు. గృహ నిర్మాణ సమస్యలపై లబ్ధిదారులతో మాట్లాడారు. మండలంలోని గ్రామీణ పీఎంఈవై పథకం కింద 595 గృహాలు మంజూరయ్యాయన్నారు. ఇందులో 256 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు బిల్లు మంజూరు కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈఓపీఆర్‌డీ నాగరాజు, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సుమలత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, నరసింహా పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ



**రుద్రవరం, నవంబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోటకొండ, పెద్ద కంబలూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ఎంపీడిఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగులకు వృద్దులకు అభయహస్తం వితంతువులకు ఇంటివద్దకు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈమె వెంట తెదేపా మాజీ ఎంపిటిసి జంగిటి రాజుయాదవ్, పంచాయితీ కార్యదర్శి షాహినూర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పంపిణి

**-మాజీ జడ్పీటిసి**



**నందవరం, నవంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామిల్లో భాగంగా అమలు చేసిన ప్రథమ పథకంలో నిరుపేదల పెన్షన్ ఒకటి అని మాజీ జడ్పీటిసి వైస్ ఛైర్మన్ పుష్పావతి అన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరంలో బూత్ కన్వీనర్ బెలగల్ జగదీష్ కాలనీలో ప్రతినెల అందిస్తున్న పెన్షన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన చేపడుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో 95శాతం ఫించన్ పంపిణీ

**- ఎంపిడిఓ సుమిత్రమ్మ**



**పగిడ్యాల, నవంబరు 1,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో 95శాతం ఫించన్ పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. శనివారం గ్రామసచివాలలో ఫించన్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పర్యవేక్షించారు. ఉదయం 7గంటల నుండి పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, ఫించన్ పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగిందన్నారు. మండలంలోని నెహ్రూనగర్ సచివాలయం -1, సచివాలయం -2, పాత ముచ్చుమర్రి సచివాలయం, కొత్త ముచ్చుమర్రి సచివాలయం, పగిడ్యాల సచివాలయం -1, సచివాలయం -2, సచివాలయం -3, ప్రాతకోట సచివాలయం -1, సచివాలయం 2, సచివాలయం 3, పరిధిలోని గ్రామాలలోని 4794 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీతకార్మికులు, మత్స్యకారులైన ఫించన్‌దారులకు రూ. 20,11,4,000లు పంపిణీ చేయావలసి వుండగా 95శాతం పంపిణీ చేశామనీ, మిగతా ఫించన్‌దారులు అందుబాట్లో లేనందున 5శాతం పంపిణీ మిగిలివుందనీ 100శాతం పంపిణీ చేస్తామనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ తెలిపారు.

## పంచాయతీ నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**- పెద్దగొనేహాల్ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టిన డీఎల్‌పీఓ తిమ్మక్క**



**హొళగుంద, నవంబరు 01, ప్రభాతవార్త;** పంచాయతీ నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎల్‌పీవో తిమ్మక్క అన్నారు. శనివారం మండలంలోని పెద్దగొనేహాల్ గ్రామాన్ని ఆమె సందర్శించి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి, సర్పంచులపై విచారణ చేసి ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించి శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని పరిశుభ్రత, తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి శుభ్రత, డ్రైనేజీ క్లీనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లక్షల్లో స్వాహా చేసిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఆరోపణలు నిజమైతే ఉపేక్షించే పరిస్థితే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, షఫీ, రాజ్‌కుమార్, గ్రామస్తులు వెంకటరాముడు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

**కర్నూలు, నవంబర్ 01 ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11639 పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి వాటిని భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు శనివారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి బీసన్న, నగరనాయకులు చంటి అఖిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సై నుండి కానిస్టేబుల్ వరకు మొత్తం 13 కేటగిరీలలో 11639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్ర హోం శాఖ మంత్రి నివేదిక ఇచ్చినప్పటికీ వాటి భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు రాష్ట్ర పోలీస్ శాఖలో సిబ్బంది కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని డిజిపి స్థాయి అధికారులు ప్రభుత్వానికి లేఖ రాసిన స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు యువ గళం పాదయాత్రలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మొత్తం పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 17 నెలలు పూర్తి అవుతావున్న పోలీస్ శాఖ ఖళీ పోస్టుల భర్తీ గురించి మాట్లాడకపోవడం నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు అదేవిధంగా గతంలో వైసీపీ ప్రభుత్వం హాయంలో 2022 సంవత్సరంలో 411 ఎస్సై పోస్టులకి,6100 కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షల సైతం రాసినప్పటికీ న్యాయమైన వివాదాల కారణంగా భర్తకి ఆటంకం ఏర్పడిందని నాడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి పాలకులు వీటన్నిటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగులను గాలికి వదిలేసారని ఇప్పటికైనా స్పందించి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11639 పోస్టుల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా నిరుద్యోగులను కలుపుకొని కూటమిపాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.




## కోటపాడులో ముగ్గురిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, నవంబరు 1,ప్రభాతవార్త:**

కొలిమిగుండ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం మర్రిబోయిన సునీల్ ఇంటిముందర పెట్టిన మోటార్ సైకిల్ గైని నరేంద్ర అనే వ్యక్తి దొబ్బినారని ఆ విషయంలో గైని నరేంద్రపై మర్రిబోయిన సునీల్, వెంకటరాముడు, ముత్తులయ్యలు ముగ్గురు కలిసి కొట్టినారని గైని నరేంద్ర కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా వీరి ముగ్గురిపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## నేడే కర్నూలులో కురువ కార్తిక వనభోజనం



**కర్నూలు నవంబర్ 01 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్వర్యంలో జరిపే 23వ కార్తిక వనభోజన కార్యక్రమం నవంబరు 2 వ తేదీన శ్రీ భీరలింగేశ్వర స్వామి దేవాలయం పెద్దపాడు రోడ్డులో ఎపి మోడల్ స్కూల్ దగ్గర జరిగే కార్తీక వనభోజన కార్యక్రమంలో కురువ కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు కురువ కులస్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా మంత్రి సవితమ్మ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హిందూపురం ఎంపీ పార్థసారథి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

## ఆదోనిని జిల్లాకేంద్రం చేయాలని.. పెద్దహరివానంను మండలకేంద్రం చేయాలని..

**- రోడ్డుపై ధర్నా చేపట్టిన పెద్దహరివానం మండల సాధన కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు - పెద్దహరివానం బంద్ సంపూర్ణం...**



**ఆదోనిలీగల్, నవంబర్01, ప్రభాతవార్త;** ఆదోనిని జిల్లాగా ప్రకటించి, పెద్దహరివానం గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పెద్దహరివానం మండల సాధన కమిటీ సభ్యులు, గ్రామస్తులు చేపట్టిన బంద్ సంపూర్ణం జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వచ్ఛందంగా గ్రామంలో ఉన్న దుకాణాలు, సిరుగుప్ప రోడ్డులో ఉన్న దుకాణాలను వ్యాపారస్థులు బంద్ చేసి నిరసనలో పాల్గొన్నారు. స్థానిక ఆదోని-సిరుగుప్ప బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి దాదాపు 2 గంటలపాటు నిరసన వ్యక్తం చేశారు. దీంతో కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప నుంచి వస్తున్న వాహనాలు, ఆదోని నుంచి వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న తాలూకా సిఐ నల్లప్ప, ఇస్వీ పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళనకారులను శాంతిపజేసి బంద్‌ను విరమింపజేశారు. సాధన కమిటీ సభ్యులు ఆదినారాయణరెడ్డి, మెడికల్ నాగరాజు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమైన ఆదోనిని జిల్లాగా ప్రకటించి వెనుకబడిన ప్రాంతమైన పెద్దహరివానాన్ని మండలంగా చేయాలని ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు, ఆందోళన ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా శాంతియుతంగానే బంద్‌ను పాటించామన్నారు. ఈనెల 16వ తేదలోపు ప్రకటన ఇవ్వకపోతే 16 నుంచి ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. సర్పంచు రాముడు, వైస్ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రారెడ్డి, మధుసూదన్, సున్ను, కరెప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదోని మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీలు ఎంపిక

**- క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్ - ఆదోని మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం మల్లికార్జున**



**ఆదోనిలీగల్, నవంబరు01, ప్రభాతవార్త;** కర్నూలులో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఆదోని మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎన్నికయ్యారని పాఠశాల హెచ్ఎం మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్వేత, అండర్-14 ఫుట్‌బాల్ పోటీల్లో ఏడో తరగతి చదువుతున్న నవ్య, అలాగే అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న దుర్గ ఎంపికయ్యారన్నారు. ఈనెల రెండో వారంలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి క్రీడల్లో రాణించేలా పీఈటీ కృష్ణ, రోజాబిలు కృషి చేశారన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు సుధాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉంది.. ఈ డివైడర్‌ను ముందుకు పొడిగించండి..!



**ఆదోనిలీగల్, నవంబరు01, ప్రభాతవార్త;** పట్టణంలోని ప్రధాన రోడ్డులో టూటౌన్ పక్కన ఒక నూతన హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంకును ఏర్పాటు చేస్తున్నారు. దీనికి ఎదురుగా ఒక పెద్ద డివైడర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఒక పెద్ద మూడు రోడ్ల కూడలి టర్నింగ్ పాయింట్ ఉంది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఉందని పలువురు వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గతంలో ఎస్‌కేడీ కాలనీ ఇంటర్నేషనల్ లాడ్జి నుంచి టూటౌన్ వరకు భారీ డివైడర్‌ను నిర్మించడం జరిగింది. ఇక్కడ కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి. కూడలి పాయింట్ కనుక ఈ డివైడర్‌ను 15 అడుగులు ముందుకు కొనసాగించాలని ప్రజలు, ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఎన్టీఆర్ విగ్రహం వరకు మాత్రమే ఉండడం వల్ల పలు వాహనాలు వేగంగా వస్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, మున్సిపల్ ప్రధాన రోడ్డు కావడంతో డీఎస్పీ బంగ్లా, ఎమ్మిగనూరు వైపు పలు భారీ వాహనాలు వెళ్తున్నాయి. ప్రస్తుతం నూతన పెట్రోల్ బంకు కూడా డివైడర్‌కు పక్కనే నిర్మిస్తున్నారు. కావునా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఆగిపోయిన డివైడర్ కొంచెం 15 అడుగులు ముందుకు పొడిగిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీలో మహిళ ఉద్యోగి నిర్లక్ష్యం

**- ఆ ఉద్యోగికి మెమో ఇచ్చిన వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ..**



**వెల్దుర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లను లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ఇచ్చారు.అయితే వెల్దుర్తి పట్టణంలోని 2వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళ పోలీస్ ఉద్యోగి శనివారం సచివాలయంలోనే వితంతు,వికలాంగులు,వృద్దుల ఫింఛన్లను పంపిణీ చేసింది.వెల్దుర్తి ఇఓ లక్ష్మీనాథ్ సచివాలయం-2ను ఆకస్మిక తనిఖీ చేసేందుకు వెళ్లారు.అయితే ఆ సమయంలో సైతం ఆ మహిళ ఉద్యోగి సచివాలయంలోనే ఫింఛన్‌దారులకు వేలిముద్రలు తీసుకొని ఫింఛన్‌లు ఇచ్చారు.అదేవిధంగా 4వ వార్డులో ఒక వృద్ధురాలు లక్ష్మీదేవి నడవలేని స్థితిలో ఉన్న ఆమె వేలిముద్రలు పడడం లేదని సచివాలయానికి రావాల్సిందేనని చెప్పినట్లు లక్ష్మీదేవి తెలిపారు.ఆ వార్డులోని కొందరికి ఫింఛన్లు పంపిణీ చేసి మిగతా వారు సచివాలయాలనికి వచ్చి తీసుకెళ్లండని తెలిపినట్లు ఫింఛన్‌దారులు వాపోయారు.ఫింఛన్‌దారులు మాట్లాడుతూ తాము నడవలేని,కదలలేని సితిలో ఉన్నామని తాము తప్పనిసరిగా సచివాలయానికి రావాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్ల వద్దకే ఫింఛన్‌లు ఇస్తారని విన్నాం ఇలా ఎందుకు జరుగుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ ఆ ఉద్యోగి నిర్లక్ష్యం పట్ల మెమో జారీ చేసినట్లు తదుపరి చర్యలకై జిల్లా అధికారులకు నివేదించామన్నారు.

## పేదల బతుకుల్లో వెలుగునింపడమే టీడీపీ లక్ష్యం



**గోనెగండ్ల, నవంబరు 1, ప్రభాతవార్త :**

పేదల బతుకుల్లో వెలుగులు నింపడమే కూటమీ ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు.శనివారం గాజులదిన్నె గ్రామంలో ఆయన పింఛన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వృద్దులు,వింతతువులకు రూ.4వేలు ఇచ్చారు.అలాగే వికలాంగులకు రూ.6వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని పేదల బతుకుల్లో వెలుగునింపిన పథకం ఎన్టీఆర్ బరోసా పథకం అన్నారు.చంద్రబాబునాయుడి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గాజులదిన్నె మాజీ సర్పంచ్ యాకోబ్,ఉప సర్పంచ్ రాజు,రాముడు,టీడీపీ నాయకులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# యన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**కోవెలకుంట్ల, నవంబరు 1,ప్రభాతవార్త :**
యన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఇంత పెద్దఎత్తున చేస్తున్న రాష్ట్రం దేశంలోనే అంధ్రప్రదేశ్ మొదటిదని దీనిని సువర్ణాక్షరాలతో లిఖితము చేయాల్సిన అవసరము ఎంతైన ఉందని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు మౌళిక వసతలు శాఖ మంత్రి బిసిజనార్దనరెడ్డి అన్నారు. యన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లో బాగంగా శనవారము జిల్లాలోని కోవెలకుంట్లపట్టణంలోని సంతపేటలో పాల్గొని వృద్దులకు వికలాంగులకు,వితంతవులకు పించనులను పంపినీ చేశారు.ముందుగా మంత్రి సంతపేటకు చేరుకోగనే టిడిపి నాయకులు కరిమద్దె మురళీ సారథ్యంలో స్వాగతము పలికారు. అక్కడ ఉన్న డ్రైనేజిని చూసిన మంత్రి వెంటనే దీనిని పూడ్యేకార్యక్రమము చేపట్టాలని ఎఈ సాయికి అదేశాలు జారీ చేశారు అంతనరము అక్కడే ఉన్న అంగన్‌వాడీ సెంటరును మంత్రి తనికీ చేశారు అక్కడ చిన్నారుల అందకారము ఉన్న విషయాన్ని చూసి చలించిన మంత్రి సిబ్బందిపై అగ్రహము వ్యక్తం చేశారు వీరు ఏమి పాపము చేశారని చీకటిలో ఉంచారని అన్నారు దీనితో వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా గోడలకు వస్తున్నందును నిలిపి వేశామని అలాగే చాలా కాలం క్రితము నిర్మాణము చేట్టముతోమొత్తం కారుతున్నదని చెప్పారు. దీనితో యంపిడిఓ వరప్రసాదును పిలిచి వెంటను దీనిని మరమ్మత్తు చేయించాలని అదేశాలు జారీ చేశారు అనంతరము ఈఓ ప్రకావ్‌నాయుడు సారథ్యంలో పించనుల పంపినీ చేశారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రో ఇంత పెద్దఎత్తును పించనుల పంపినీలు సంక్షేమం అందిస్తున్న రాష్ట్ర ఎపినే అన్నారు. ప్రజలకు అబివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నామని అర్హులైనప్రి ఒక్కరికి పించను రూ 3000 నుండి రూ 4000లకు పెంచి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని అర్థికి ఇబ్బందులు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం అభ్యున్నతే మా నాయుకుడికి ముఖ్యమన్నారు. రాజకీయం కోసం విమర్శలు చేయడము తప్ప విదానపరంగా మాట్లాడే ధైర్యం వైసిపినాయకులకు లేదన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 90శాతము హామీలు అమలు చేశామని త్వరలో మిగిలినవి కూడా అమలు చేస్తామన్నారు. రాబోవే రోజుల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తామన్నారు. కాలం చెల్లిన వైసిపి పార్టికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు.ఈకార్యక్రమంలో అన్ని శాఖలఅదికారులు, తెలుగు దేశం నాయకులు మురళీ, పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల నాగేంద్రబాబు, యస్‌ఎ గఫూరు, గజ్జలవుశేనయ్య, చిన్నవెంటకసుబ్బారెడ్డి (గుండయ్య), వాసగిరి నాగేంద్ర, కులాయి, లాయరు అంజనేయులు గడ్డంనాగేశ్వరరెడ్డి గడ్డంఅమరనాదరెడ్డి అమడాల మద్దిలేటి తదిరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా బోధన..అందించాలి

**: పాఠశాలల్లో పరిశుభ్రత, భోజన నాణ్యతపై కలెక్టర్ సిరి ప్రత్యేక దృష్టి**



**కర్నూలు, నవంబర్ 01, ప్రభాతవార్త:**
విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలంటూ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలోని ఉర్దూ హై స్కూల్‌ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా పాఠశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం తయారు అవుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. భోజనం తయారీ సమయంలో పరిశుభ్రత, నాణ్యత కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు లేకుండా ప్రత్యేకంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, పాలు ఇస్తున్నారా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెప్తున్నారు వంటి అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై హెడ్ మాస్టర్ నివేదించగా, వాటి పరిష్కారానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని డిఈఓకు సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ.. ప్రభుత్వ పథకాలు



**ప్యాపిలి నవంబర్ 1ప్రభాతవార్త:**
అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు.మండలంలోని సిద్ధనగట్టు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు. ప్రతి పింఛన్ మీకు భరోసా, ప్రతి రూపాయి మీకు అండని ఉద్ఘాటించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ముందు ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖాజాపీరా, మెట్టుపల్లి సుదర్శన్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ భారతి, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వర్గ పోరు కంటే.. సీఎంగా జగన్ కోసం కష్టపడుతా

**: రాజీవ్ రెడ్డి వైకాపా ఇంచార్జి**



**ఎమ్మిగనూరు. నవంబర్ 01ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వర్గ విభేదాలు లేకుండా వైసీపీ ముఖ్య మంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ని చూడడమే నా లక్ష్యం అని ఎర్రకోట రాజీవ్ రెడ్డి అన్నారు. శనివారం విలేకర్ల సమావేశాని మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి స్వగృహం నందు ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని రాబోయే రోజులలో పార్టీ కోసం కష్టపడతామని మా తాత చెన్నకేశవరెడ్డి మా నాన్న జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాబోయే కార్యక్రమాలను ప్రజల వైపు తీసుకెళ్లడానికి ముందుకు వస్తామని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ మూడవ తరం అని కొందరు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని ఎలా స్వీకరి స్తారని అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. గతం నుండి ఇప్పటి వరకు మా కుటుంబం పై ప్రేమతో అభిమానం తో కలసి సాగుతున్న ప్రతి ఒక్కరికి, ప్రత్యేకంగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ నాగేశప్ప, పట్టణం.మండల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతిని కలసిన శ్రీశైలం చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు1,ప్రబాతవార్త**
బారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడును శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు కడపలో ప్రభుత్వ అతిధి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం శ్రీశైలదేవస్థానం శ్రీస్వామివారి శేషవస్త్రము,ప్రసాదమును అందజేసారు.మాజీ రాష్ట్రపతి వెంకయ్యానాయుడుని శ్రీశైల మల్లన్న దర్శనార్దం రావాలని కోరారు.ఈ సందర్బంగా శ్రీశైలదేవస్థానంకు చైర్మన్‌గా నియామకం అయినందుకు ప్రత్యేక అబినందనలు తెలిపారు.



# ప్రతి పంటకు.. ఈక్రాప్ నమోదు చేయాలి

**: సాగు చేసిన పంటలు రికార్డుల్లో సరిగ్గా నమోదయ్యేలా చూడాలి**
**: పత్తి, ఉల్లిపాయ పంటలను సరిగా ఆరబెట్టి మంచి ధరలు పొందాలి**



**కర్నూలు, నవంబర్ 01, ప్రభాతవార్త :**
ప్రతి పంటకు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో ఈక్రాప్ నమోదును పరిశీలించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి పంటల వివరాలను తెలుసుకున్నారు. రికార్డుల్లో నమోదైన పంటలు వాస్తవంగా పొలాల్లో సాగు చేయబడుతున్నాయా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించారు. కలెక్టర్ పుల్లయ్య, లక్ష్మన్న రైతుల పొలాల్లో ఉల్లిపాయ పంటను సందర్శించి, రైజ్డ్ బెడ్స్ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. ఈ విధానం వర్షాలు, నీటి నిల్వల వల్ల కలిగే నష్టాలను తగ్గిస్తుందని తెలిపారు. పత్తి రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న కోత వివరాలు తెలుసుకున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కొనసాగుతోందని, మంచి నాణ్యత కలిగిన పత్తికి క్వింటాల్‌కు రూ.8,110 ధరగా కొనుగోలు జరుగుతోందని చెప్పారు. పత్తిని శుభ్రంగా, పొడిగా, సరిగా ప్యాక్ చేసి విక్రయించాలన్నారు. ఉల్లిపాయ, పత్తి పంటలను కోత అనంతరం సరిగా ఆరబెట్టడం ద్వారా మెరుగైన నాణ్యతతో మంచి ధరలు పొందవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి రుఫస్, హార్టికల్చర్ అధికారి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగంతోనే.. ఆంధ్రరాష్ట్ర అవతరణ

**– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు విద్య, నవంబరు 1, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాత్రికి రాత్రి రాలేదని అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే వచ్చిందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత ్సవాన్ని పురస్కరించుకొని టీజీవి కళాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్ సాంస్కతిక తెలుగు నాటక రంగ అకాడమి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కర్నూలు ఉత్సవ్-2025 ర్యాలీని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుంచి సి క్యాంపులో ఉన్న టీజీవి కళాక్షేత్రం వరుకు సాగింది. కార్యక్రమంలో టీజీ వెంకటేష్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్‌పాల్, ఏపీ రాష్ట్ర సాంస్కృతిక నాటకరంగ అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త బివి రెడ్డి, రవీంద్రా విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య, తెలంగాణ రాష్ట్ర రిటైర్డు డీజీపీ కోత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆర ్యవైశ్య సామాజిక వర్గానికి మాత్రమే చేయలేదని రాష్ట్రం కోసం అన్ని సామాజిక వర్గాల కోసం తెలుగువారికోసం చేశారని వెల్లడించారు. అలాంటి గొప్పవారిని ప్రతిసామాజికవర్గం వారు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. పొట్టిశ్రీరాములు స్మారకార్థం అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం 50 అడుగుల విగ్రహంతో పాటు మ్యూజియం ఏర్పాటుచేస్తుందని వెల్లడించారు. టీజీవి కళాక్షేత్రంలో వారంరోజుల పాటు జరిగే కర్నూలు ఉత్సవ్ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని కళాకారులను ప్రోత ్సహించాలన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ టీజీ వెంకటేష్ టీజీవి కళాక్షేత్రాని ్న అభివృద్ధి చేసి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని అకాంక్షించారు.

# ప్రజా ఆధినేతకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రత్యేక గౌరవం

**: మొంథా తుపాన్‌లో ప్రజా సమస్యలతో వెన్నంటిగా నడిచిన నాయకత్వం**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అరుదైన గౌరవం**
**: కూటమి రాజకీయాలలో రాష్ట్రంలో ప్రత్యేక స్థానం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**





**ఆత్మకూరు,నవంబర్01,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మొంథా తుపాన్‌తో ప్రజలను వరదలతో ముంచెత్తుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకోని కూటమి పాలకులు, అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోని తుపాన్ విపత్తును ఎదుర్కొనే విదంగా అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి నియోజకవర్గంలో ప్రజలు, రైతులు, వరదలో ఏ ఒక్కరు నష్టపోకుండా చూసే బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని తుపాన్ సహితం లెక్కచేయ కుండా ప్రజల కోసం వరదలో నడుచుకుంటూ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు, రైతుల సమస్యలు అడిగి తెలుకుంటూ నేను ఉన్నానంటూ భరోసా కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం ప్రజా ఆధినేత ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రంలోనే ప్రత్యేక గౌరవం దకి ్కంచుకున్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మొంథా తుపాన్‌లో కష్టపడి పనిచేసిన ఎంఎల్ఏ, మంత్రులకు, ముఖ్యమంత్రి ఇచ్చిన అరుదైన గౌరవం శ్రీశైలం నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొంథా తుపాన్‌లో నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులను అప్రమత్తం చేసి ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కలి ్పంచే విదంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మహనంది, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు ప్రాంతాలలో వరదలు ఉధృత్తంగా రావడంతో రైతన్నలకు ఏ ఆపార నష్టం కలగకుండా అధికారులు పరిశీలన చేసి నష్టపరిహారం అందించే విదంగా చొరవ తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. దేశంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది వాహనదారులు, భక్తాదులు, పర్యటకులు, శ్రీశైలం నియోజకవర్గం మీదనే రాత్రివేళ సమయంలో తుపాన్‌లో ప్రయాణించాల్సిన సమయం గుర్తించి అధికారులను అప్రమత్తం చేసి ఎక్కడిక్కడ వాహనాలను దారి మళ్లింపు చేసే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు వరదలో చిక్కుకున్న ప్రజలకు ఆకలి దప్పికలు తీర్చేందుకు అల ్పాహారం, బోజనం వసతి, పునరవాస కేంద్రాలను ఏరా ్పటు చేసి మొంథా తుపాన్‌లో ఏ ఒక్కరికి ఆపార నష్టం జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడం చంద్రబాబుతోనే సాద్యమవుతుందన్నారు. కూటమి రాజకీయాలలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ అయిన నాకు ప్రత్యేక స్థానం కల్పించిన ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజలు, అధికారుల నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే.. ఉద్యమిస్తాం

**- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ : ఎమ్మెల్యే విరుపాక్షి**



**హొళగుంద, నవంబర్01, ప్రభాతవార్త;**
కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. శనివారం మండలంలోని హెబ్బటం, పెద్దగొనేహాల్, ఇంగళదహాల్ గ్రామాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించడానికి వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశాడన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి హొళగుంద-ధణాపురం రోడ్డు అధ్వానంగా ఉందని, రోడ్డు వేయాలని జిల్లా అధికారులకు చాలాసార్లు వినతి పత్రం, ధర్నాలు చేసినా కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వం విద్య, వైద్యాన్ని వ్యాపారం చేస్తోందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం నేర్పే రోజులు దగ్గర ఉన్నాయన్నారు. పీపీపీ విధానాన్ని రద్దు చేసేందుకే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పీపీపీ విధానాన్ని రద్దు చేయకపోతే భవిష్యత్‌లో రోగాలకు బాధపడిన వారు లక్షల్లో డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని చెప్పిందన్నారు. పీపీపీ విధానాన్ని రద్దు చేసేంతవరకు పార్టీలకు అతీతంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని ఈనెల 11వ తేదీన ఆలూరులో ప్రైవేటీకరణ చేయకూడదని భారీ ర్యాలీ చేయడం జరుగుతుందని, ఈ ర్యాలీకి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీఉల్లా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, మూడు గ్రామాల సర్పంచులు కొత్త ఇంటి వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి, వైఎస్సార్సీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, మల్లికార్జున, రఫిక్, మోనేష్, శంభో వెంకటగిరి, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# భౌతిక గాయానికి నివాళులు..

**: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమ్మ.**



**ఆదోని నవంబర్01 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కపాటి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన గ్రామస్తులు పొలంలో పత్తి విడిపించేందుకు ఆటోలో ఎమ్మిగనూరుకి వెళ్తుండగా కోటేకల్ క్రాస్ కొండల్లో ఆటోను ఢీ కొట్టిన మినీ బస్ సంఘటన శనివారం. యాక్సిడెంట్లో రంగావేణి (15) సరస్వతి (28) మృతురాలుకి ఇద్దరు సంతానం ఒక బాబు పాప కలరు. వీరిద్దరూ అక్కడికక్కడ మృతిచెందగా మిగతా 12 వారికి గాయాలయ్యాయి. వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. ఈ సంఘటన జరిగిన విషయాన్ని తెలుసుకొని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ రంగవేణి భౌతిక గాయానికి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ఈ సంఘటన జరగటం దురదృష్టకరమని కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంబడి కపాటి మాజీ సర్పంచ్ మాధవ.టిడిపి యువ నాయకుడు మహదేవ్ తదితరులు పాల్గొన్నారు

# బొలెరో బోల్తా.. ఒకరు మృతి



**మహానంది, నవంబరు 1, ప్రభాతవార్తః**
మహానంది మండలం నల ్లమల అటవీ ప్రాంతంలోని దాదా ఖలందర్ దర్గా వద్ద శనివారం బొలెరో వాహనం అదుపు తప్పి బ్రిడ్జిపై బోల్తాపడిన సంఘటనలో గాజుపల్లెకు చెందిన అబ్దుల్ మజీద్ (50) మృతిచెందినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గిద్దలూరు నుండి గాజులపల్లెకు వస్తున్న బొలెరో వాహనం ప్రమాదానికి గురికావడంతో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కోసిగి ఎస్ఐగా రమేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ..



**కోసిగి, నవంబరు 1, ప్రభాతవార్త :**
కోసిగి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా రమేష్‌రెడ్డిని జిల్లా ఎస్పీ నియమించడంతో శనివారం ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు.. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన హనుమంతరెడ్డి కర్నూలు టూటౌన్ స్టేషన్‌కు బదిలీ కావడంతో కర్నూలు ఎస్పీ కార్యాలయంలో మహిళా విభాగం ఎస్‌బి ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న రమేష్‌రెడ్డి బదిలిపై కోసిగికి రావడం జరిగింది..ఈ మేరకు రమేష్‌రెడ్డి కోసిగి పోలీసు స్టేషన్‌లో శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించగా, సిబ్బంది ఆయనకు సాదరంగా గౌరవ వందనంతో ఆహ్వానం పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలంలో శాంతి, భద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ శక్తి వంచన లేకుండా ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. అనంతరం సిఐ మంజునాథ్‌తో కలసి గౌరవవందనం చేసారు..

# వెల్దుర్తి ఎస్సైగా పదవీబాధ్యతలు చేపట్టిన ఎం.నరేష్

**వెల్దుర్తి,నవంబర్1,ప్రభాతవార్త :**
వెల్దుర్తి ఎస్సైగా ఎం.నరేష్ శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు.ముందుగా ఆయన స్థానిక శైవక్షేత్రమైన కామేశ్వరిదేవి సహిత బ్రహ్మగుండేశ్వరస్వామిని దర్శించుకున్నారు.స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కొత్త ఎస్సైకు శాలువ,పూలమాలలతో ఆలయ కమిటీ పెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి సన్మానించారు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి.అశోక్ గూడురు పిఎస్‌కు సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో పూజా కార్యక్రమాల అనంతరం కొత్త ఎస్సై ఎం.నరేష్ పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ కొత్త ఎస్సై నరేష్,ట్రైనీ ఎస్సై విద్యశ్రీతో కలిసి పాత్రికేయులతో మాటా ్లడారు.శాంతిభద్రతల విషయంలో తనకు సహకరించినట్లుగా మీ కొత్త ఎస్సైకు సహకరించాలని పాత్రికేయులను కోరగా తాము పూర్తిగా సహకారం అందిస్తామని వారు తెలిపారు.పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీస్‌సిబ్బంది,హోంగార్డులు పరిచయం చేసుకున్నారు.శాంతిభద్రతల విషయంలో రాజీ పడబోనని ఎస్సై నరేష్ తెలిపారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం అన్నారు.హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఎస్సై జి.అశోక్‌ను శాలువ,పూలమాలలతో సొసైటీ సభ్యులు శ్రీకాంత్ సన్మానించారు.నిరుపేదలకు ఎస్సై అశోక్ తన వంతు సహాయసహకారాలు అందించారని వారు గుర్తు చేసుకున్నారు.

